తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
తేదీ : 17.12.2016

Rc. No. 247/R & T/Rect.1/2016-11

# పత్రికా ప్రకటన

పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌లో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) 25 పోస్టులు, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయవర్స్) 134 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 247/R & T/Rect.2/2016 తేదీ 13.09.2016న జారీ చేయడం జరిగింది. ఈ పోస్టులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు, సర్టిఫికేట్ల వెరిఫికేషను మంగళగిరిలోని ఏపియస్‌పి 6వ బెటాలియన్‌లో 07.11.2016 నుంచి 01.12.2016 వరకు జరిగింది. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు, సర్టిఫికేట్ల వెరిఫికేషనులో క్వాలిఫై అయిన అభ్యర్థులు ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులకు హాజరుకావలసి ఉంది. ట్రేడ్ టెస్టు, డ్రయివింగ్ టెస్టులు యస్ఏఆర్. సిపిఎల్, అంబర్‌పేట, హైదరాబాదులో 13.12.2016 నుంచి 23.12.2016వరకు నిర్వహించడం జరుగుతుంది. క్వాలిఫై అయిన అభ్యర్థులకు ట్రేడ్‌టెస్టు, డ్రయివింగ్ టెస్టు కొరకు హాల్ టిక్కట్టు వెబ్‌సైటులో అప్‌లోడ్ చేయడం జరిగింది. అభ్యర్థులు హాల్ టిక్కట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. అభ్యర్థులు అవసరమైన ఫారమును నింపి, విద్యార్హతలు, నివాస వివరాలను అందులో రాయాలి. పి.ఎం.టీ.,పి.యి.టి. టెస్టులకు జారీచేసిన హాల్ టిక్కట్టు కాపీ, ట్రేడ్‌టెస్టు, డ్రయివింగ్ టెస్టులకు జారీచేసిన హాల్ టిక్కట్టు, ఆధార్‌కార్డు లేదా మరో గుర్తింపు కార్డు డ్రయివింగ్ లైసెన్సు ఒరిజినల్ తీసుకుని రావాలి. ఇతర ఒరిజినల్ సర్టిఫికేట్లన్నీ తీసుకుని రావాలి.

2. సమయం సరిపోనందువల్ల, సమాచారం పొందడంలో ఆలస్యం జరగడం వల్ల సర్టిఫికేట్లన్నీ తీసుకోవడం సాధ్యపడలేదని, కొంత వ్యవధి ఇవ్వాలని కొందరు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.

3. పి.సి. డ్రయివర్స్ / పి.సి.మెకానిక్స్ పోస్టులకు అభ్యర్థులందరికీ డ్రయివింగ్ / ట్రేడ్‌టెస్టు కోసం హాల్ టిక్కట్లు జారీ చేయడం జరిగింది. టెస్టు యస్.ఏ.ఆర్.,సి.పి.ఎల్, అంబర్‌పేట, హైదరాబాదులో 13.12.2016 నుంచి 23.12.2016వరకు నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు సర్టిఫికేట్లు సేకరించడంలో సమస్యలు ఉంటే తమకు కేటాయించిన తేదీ తర్వాత ఏ టెస్టులు జరిగే రోజుల్లో ఎప్పుడైనా డ్రయివింగ్ / ట్రేడ్‌టెస్టుకు హాజరుకావచ్చు, కాని, 23.12.2016వ తేదీ తర్వాత టెస్టులకు హాజరయ్యే అవకాశం అభ్యర్థులెవరికీ లేదు. అది టెస్టులకు చివరి తేదీ.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్